జాతీయ వార్తను ఈ-పేపర్‌లోనూ, డబ్ల్యుడబ్ల్యూడబ్ల్యూ.జాతీయవార్త.కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..

జాతీయ వార్త తెలుగు దినపత్రిక

మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రికలో ప్రచురిస్తాం. మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761

epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

ఆదివారం | 17-5-2026 | శ్రీకాకుళం | సంపుటి: 3 సంచిక: 674 పేజీలు: 4 వెల : రూ.7

మూడేళ్లలో ..

-పెట్టుబడులతో ఉత్తరాంధ్రకే వలసలు -స్వచ్ఛాంధ్ర కోసం ఆపరేషన్ క్లీన్ స్వీప్ - స్వచ్ఛ పథంతో రహదారుల శుభ్రం
-స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో సీఎం చంద్రబాబు -జిల్లాలోనూ 4 వాహనాల కాన్వాయ్‌తో సీఎం ప్రయాణం

నేరేడీ చేస్తా!

నరసన్నపేట, మే 16(వార్త):

గొడ్డలి పార్టీతో ఉత్తరాంధ్ర అభివృద్ధిపై వేటు పడిందని, ప్రజా ప్రభుత్వంలో ఉత్తరాంధ్ర నుంచి వలసలు వెళ్లకుండా ఉత్తరాంధ్రకే వలసలు వచ్చేలా సంకల్పం తీసుకున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఉత్తరాంధ్ర తో పాటు రాయల సీమ కోస్తా జిల్లాల అభ్యర్థులు అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. రోజుకు ఓ డ్రామాతో వచ్చే వారితో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మళ్లీ రాష్ట్రంలో వైకుంఠపాళి వద్దని హెచ్చరించారు. శ్రీకాకుళం జిల్లా నరసన్నపేటలోని తామ్రపల్లిలో స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. ప్రజా వేదిక సభలో పాల్గొని ముఖ్యమంత్రి ప్రసంగించారు. "రాష్ట్రం పరిశుభ్రంగా ఉండాలనే సంకల్పంతోనే స్వచ్ఛాంధ్ర కార్యక్రమం చేపట్టాం. స్వచ్ఛపథం కార్యక్రమంలో భాగంగా గ్రామీణ అర్బన్ ప్రాంతాల్లోని రహదారులను శుభ్రపరిచేలా ప్రభుత్వం కార్యాచరణ చేపట్టింది. ప్రతినెలా ఒకటో తేదీన పేదల సేవలో కార్యక్రమంలో పాల్గొని అర్హులకు స్వయంగా పింఛన్లు అందించడం ద్వారా ఎంతో ఆనందం కలుగుతోంది. పేదరికం లేని సమాజం , ప్రజల జీవన ప్రమాణాలు పెంచాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాం. జనాభా తగ్గుదల ఆందోళన కలిగిస్తోంది. పిల్లలే సంపద అని పిలుపునిస్తున్నాను. అందుకే మూడు, నాలుగో సంతానానికి ప్రోత్సాహకం అందించేలా నిర్ణయం తీసుకుంటున్నాం. మూడో సంతానానికి 30 వేలు, నాలుగో సంతానానికి 40 వేలు ప్రోత్సాహకం ఇస్తాం. అంగన్వాడీలను బలోపేతం చేస్తున్నాం. తల్లికి వందనం కింద రూ. 15 వేలు ఆర్థిక సాయం చేస్తున్నాం. రీ సర్వే ద్వారా భూముల రికార్డులు ప్రక్షాళన చేస్తున్నాం. ఎవరూ ట్యాంపరింగ్ చేసే అవకాశం లేకుండా ఆధునిక టెక్నాలజీని వినియోగించి పట్టదారు పాస్ పుస్తకాలను ముద్రించి అందిస్తున్నాం. 2027 మార్చి నాటికి రాష్ట్రంలో ఎక్కడా భూ తగాదాలు లేకుండా చేసే బాధ్యత తీసుకుంటామని" ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.

సగర్వంగా స్వచ్ఛత వైపు అడుగులు

"17 నెలలుగా మనం స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహించుకుంటున్నాం. స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని ఒక ఉద్యమంలా చేస్తున్నాం. పరిసరాలు, పరిశుభ్రత విషయంలో మార్పు కనిపిస్తోంది. మన ఆలోచనలు స్వచ్ఛంగా ఉంటే మన అలవాట్లు మారుతాయి. అలవాట్లు మారితే సమాజం మారుతుంది. సమాజం మారితేనే స్వచ్ఛాంధ్ర సాకారం అవుతుంది. 2047 నాటికి స్వర్ణాంధ్ర సాధన లక్ష్యంతో పనిచేస్తున్నాం. ప్రస్తుతం మన తలసరి ఆదాయం రూ. 3 లక్షలు. దీన్ని రాబోయే 22 ఏళ్లలో రూ. 54 లక్షలు చేయాలనే దిశగా ముందుకెళ్తున్నాం. పేదలను ఆర్థికంగా ఆదుకునేందుకు పీ4 తీసుకొచ్చాం. పైన ఉండే 10 శాతం మంది కింద ఉండే 20 శాతం మందిని ఆర్థికంగా పైకి తీసుకు రావాలి. 2047 నాటికి మనదేశం ప్రపంచంలోనే నెంబర్ వన్ గా నిలుస్తుంది. ఆ దిశగా ప్రదాని మోదీ ముందుకెళ్తున్నారని" సీఎం చంద్రబాబు అన్నారు.

జూన్ నాటికి 100 శాతం చెత్త శుభ్రం

"ప్రజా ప్రభుత్వం వచ్చాక 86 లక్షల మెట్రిక్ టన్నుల లెగసీ వేస్ట్ క్లియర్ చేశాం. ఈ 23 నెలల్లో 121 లక్షల టన్నుల చెత్త తొలగించాం. జూన్ కల్లా వందశాతం పూర్తవుతుంది. డోర్ టు డోర్ కలెక్షన్ ద్వారా ప్రతీ రోజూ పట్టణాల్లో 7,527 టన్నులు, గ్రామాల్లో 1,430 టన్నుల చెత్తను సేకరిస్తున్నాం. రూ.1,254 కోట్లతో 6 వేస్ట్ టూ ఎనర్జీ ప్రాజెక్టులు 6 సీబీజీ ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నాం. చెత్త ప్రాసెసింగ్ కోసం రూ.603 కోట్లతో 107 ఇంటిగ్రేటెడ్ ప్లాంట్లు సిద్ధం చేస్తున్నాం. ఇవి అక్టోబర్ నాటికి అందుబాటులోకి వస్తే డంపింగ్ యార్డ్ అనేదే ఉండదు. నెట్ జీరో క్యాంపస్ లో భాగంగా హాస్టళ్ల నుంచి వ్యర్థాలు లేకుండా ప్రణాళిక చేశాం, ప్రభుత్వ కార్యాలయాలపై సోలార్ విద్యుత్ ఉత్పత్తి, కిచెన్ గార్డెన్స్, రెయిన్ వాటర్ హార్వెస్టింగ్, కంపోస్టింగ్, వాటర్ టెస్ట్ కిట్స్, ముస్తాబు వంటివి అమలుచేస్తున్నాం. ప్రతీ నెలా 10, 20 తేదీల్లో ఈ-వ్యర్థాలు సేకరిస్తున్నాం. చెత్త సేకరణకు 200 ఈ-ఆటోలు వినియోగిస్తున్నాం. ఈ నెలాఖరు కల్లా కొత్తగా 5,000 పుష్ కార్ట్స్, 12,000 ట్రై సైకిళ్లు తెస్తాం. రాష్ట్రంలో ప్రస్తుతం 31.33 శాతం గ్రీన్ కవర్ ఉంది. 2030 నాటికి 37 శాతానికి, 2047 కల్లా 50 శాతానికి పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. 633 స్వచ్ఛ రథాలతో రోజుకు 125 టన్నుల పొడి చెత్త సేకరిస్తున్నాం. ఇప్పటికి 47 లక్షల కేజీల చెత్తను సేకరించి రూ.8 కోట్ల విలువైన నిత్యావసరాలు ఇచ్చారు. కొత్తగా గ్రీన్ షాప్స్ ను ప్రారంభించాం. ప్రజలే అక్కడికి వెళ్లి ప్లాస్టిక్, ఐరన్ వంటి వ్యర్థాలను ఇచ్చి...వస్తువులు పొందవచ్చు. వావ్ పేరుతో పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. నెల్లూరు, అనకాపల్లి, చిత్తూరులలో సర్క్యులర్ ఎకానమీ పార్కులు నిర్మిస్తున్నాం. నేటి నుంచి 50 ప్లాస్టిక్ వ్యర్థ యూనిట్లు వస్తుండగా మరో 210 యూనిట్లు జూన్‌కి అందుబాటులోకి తెస్తామని" ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.

రాష్టానికి మరిన్ని అవార్డులు రావాలి

"మన ఇల్లే కాదు. చుట్టూ ఉన్న పరిసరాలు, మన రహదారులను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలి. గతంలో నేను పాదయాత్ర చేసినప్పుడు గ్రామాలు, పట్టణాల్లో ఊరి చివర్లో ఎక్కడ చూసినా చెత్తా-చెదారం కనిపించేది. అప్పుడే రహదారులను పరిశుభ్రంగా మార్చాలని నిర్ణయించుకున్నాను. అందుకే స్వచ్ఛపథం పేరిట ఇప్పుడు కార్యక్రమం చేపడుతున్నాం. రాష్ట్రంలోని అన్ని గ్రామాల్లో మురుగునీరు వ్యర్థాలు పొంగిపొర్లకుండా మ్యాజిక్ డ్రైన్లను నిర్మిస్తున్నాం. రాష్ట్రంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను కూడా మనం వాడకుండా నిషేధం విధించుకోవాల్సిన అవసరం ఉంది. అత్యుత్తమ విధానాలను అనుసరించటం ద్వారా రాష్ట్రంలోని పంచాయితీలకు జాతీయ స్థాయి అవార్డులు వచ్చాయి. కందులవారి పల్లె, చిత్తూరు జిల్లా, కాణిపాకం ఇలా వేర్వేరు పంచాయితీలు అత్యుత్తమ పనితీరు కనబరచడం ప్రభుత్వం చేస్తోన్న కృషికి దక్కిన ఫలితంగా భావిస్తున్నాను. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నిర్వహించే ఈ శాఖలో జాతీయ స్థాయిలో 8 అవార్డులు వచ్చాయి. మరిన్ని అవార్డులను రాష్ట్రంలోని గ్రామాలు, పట్టణాలు దక్కించు కోవాలని కోరుతున్నాను. ఇవాల్టి నుంచి ఆపరేషన్ క్లీన్ స్వీప్ రాష్ట్రంలో ప్రారంభం అవుతుంది. నెలరోజు పాటు ఈ ప్రత్యేక డ్రైవ్ చేపడతాం. నాలుగు వారాల పాటు అధికారులు, ప్రజాప్రతినిధులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొనాలి. మున్సిపాలిటీలు కూడా స్వచ్ఛతా అవార్డులు దక్కించుకుంటాయని ఆకాంక్షిస్తున్నానని" ముఖ్యమంత్రి తెలిపారు.

అధికారం అంటే విధ్వంసం కాదు

"శ్రీకాకుళం నుంచి అనంతపురం వరకూ అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం. 23 నెలల్లో రూ.23 లక్షల కోట్ల పెట్టబుడులకు ఒప్పందాలు కుదిరాయి. ప్రతి ఒప్పందం కార్యరూపం దాల్చుతోంది. వీటి ద్వారా రానున్న రోజుల్లో 24 లక్షల ఉద్యోగాలు వస్తాయి. నిన్ననే పుట్టపర్తిలో డిఫెన్స్ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసుకున్నాం. కేవలం 36 రోజుల్లో అనుమతులు తెచ్చి, భూములు ఇచ్చి దేశం గర్వించే డిఫెన్స్ ప్రాజెక్టును సాధించడం మన ప్రభుత్వ సామర్థ్యానికి నిదర్శనం. అధికారం అంటే విధ్వంసం కాదు. ప్రజల జీవితాలు మార్చే అవకాశం అని నమ్ముతున్నాం. అధికారం అంటే విశాఖకు గూగుల్ తేవడం, అమరావతికి క్వాంటం తేవడం, సీమకు డిఫెన్స్ ప్రాజెక్టు తేవడం. ఇకపై ఉత్తరాంధ్ర నుంచి వలసలు కాదు..ఉత్తరాంధ్రకే వలస వస్తారు దేశంలో ఎక్కడికి పోయినా శ్రీకాకుళం కాలనీ ఉంటుంది. పోర్టులు, ఎయిర్ పోర్టులు, ఐటీ కంపెనీలు, డాటా సెంటర్లతో ఉత్తరాంధ్ర దశ మారుతుంది. సాగునీటి ప్రాజెక్టులతో దిశ మారుతుంది. దాదాపు రూ.1 లక్ష కోట్లతో రిలయన్స్ కూడా డేటా సెంటర్ ఏర్పాటుకు ముందుకు వచ్చింది. టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి ఐటీ కంపెనీలతో పాటు ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్, రెన్యూపవర్ గ్రీన్ ఎనర్జీ వంటి ప్రముఖ కంపెనీలు ఉత్తరాంధ్రలో అడుగుపెట్టాయి. జూలైలో భోగాపురం ఎయిర్ పోర్టు ప్రారంభించుకుంటున్నాం. శ్రీకాకుళం జిల్లాకు మరో ఎయిర్ పోర్టు తీసుకువస్తాం. పలాసలో కొత్త ఎయిర్ పోర్ట్ ను కూడా త్వరలో నిర్మాణం చేపడతాం. మూలపేట పోర్టు ఉత్తరాంధ్రకే అడ్వాంటేజ్ అవుతుంది. ఈ ఏడాదిలోనే మూలపేట పోర్టును ప్రారంభిస్తాం". అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.

జిల్లాను అభివృద్ధి చేస్తాం

"రాష్ట్రంలో ఎక్కువ జాతీయ రహదారి, సముద్ర తీరం, నీరు, తెలివైన ప్రజలు ఉండే జిల్లా శ్రీకాకుళం. కానీ అభివృద్ధిలో వెనుకుంది. శ్రీకాకుళం జిల్లాను అభివృద్ధి చేస్తాం. ఉత్తరాంధ్ర ఇన్ఫ్రా ప్రాజెక్టులతో పాటు సాగునీటి ప్రాజెక్టులపైనా దృష్టిపెట్టాం. ఉత్తరాంధ్రలో ఏ ప్రాజెక్టును ఎప్పటికల్లా పూర్తి చేయాలో ఇరిగేషన్ క్యాలెండర్ ఇచ్చాం. మద్దువలస స్టేజ్-2 జనవరి 2027, హిరమండలం ఎత్తిపోతల పథకం ఏప్రిల్ 2027, వంశధార ఫేజ్-2 స్టేజ్-2 (హిరమండలం రిజర్వాయర్) జూలై 2027, తోటపల్లి డిస్ట్రిబ్యూటరీస్ జూలై 2027, జంఝావతి రిజర్వాయర్ ప్రాజెక్ట్ డిసెంబర్ 2027 నాటికి పూర్తి చేయాలన్న లక్ష్యంతో పనులు చేస్తున్నాం. ఈ ప్రాంత ప్రజల చిరకాల కోరిక నేరడి బ్యారేజ్ కు అడ్డంకులు తొలగి కేంద్రం నుంచి అనుమతులు సాధించాం. నవంబర్‌లో శంకుస్థాపన చేస్తాం. రాబోయే మూడేళ్లలో నేరేడి ప్రాజెక్టు పూర్తిచేస్తామని" ముఖ్యమంత్రి తెలిపారు.

గొడ్డలి పార్టీతో అప్రమత్తంగా ఉండాలి

"ప్రపంచంలో తెలుగువారు అగ్రస్థానంలో ఉండాలని, దేశంలో ఏపీ నెంబర్ వన్ స్టేట్ కావాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాం. ప్రజలాంతా ఆలోచించాలి. 23 నెలల క్రితం వరకు ఉత్తరాంధ్రలో ఏమీ లేవు. నాటి పాలనలో ఎక్కడ చూసినా ప్రభుత్వ టెర్రరిజం, కబ్జాలు, బెదిరింపులు, కేసులు, అరాచకాలే. అచ్చెన్నాయుడు లాంటి నేతల్ని అక్రమ కేసుల్లో ఇరికించి అరెస్ట్ చేశారు. గడిచిన ఐదేళ్లలో ప్రజల్లో అశాంతి, అలజడి, అభద్రత నెలకొంది. ఎవరి ఆస్తి ఎప్పుడు కబ్జా చేస్తారో తెలీని పరిస్థితి. అనేక వనరులున్నప్పటికీ గొడ్డలి పార్టీతో ఉత్తరాంధ్ర అభివృద్ధికి వేటు పడింది. అన్నింటినీ సరిచేసి ఏపీకి మళ్లీ బ్రాండ్ క్రియేట్ చేశాం. గొడ్డలి పార్టీ నాయకులు కులాలు, మతాలు, ప్రాంతాలు మధ్య చిచ్చు పెడతారు. సోషల్ మీడియాలో అసత్య ప్రచారంతో వ్యక్తిత్వ హననం చేస్తున్నారు. నేషనల్ క్రైమ్ బ్యూరో నివేదిక ప్రకారం దేశంలో ఫేక్ న్యూస్ ప్రచారం చేసే రాష్ట్రాల్లో ఏపీ 2వ స్థానంలో ఉందంటే గొడ్డలి పార్టీనే కారణం. పంపకాల్లో తేడాలు వస్తే సొంత వాళ్లను చంపేసి మళ్లీ మాపై బురద వేస్తారు. సొంత బాబాయ్ ని చంపి ఆ నేరం నాపై మోపారు. గొడ్డలి ప్లస్ అంటూ కొత్త నాటకాలతో వస్తారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

ఏదైనా ఒక పిలుపునిస్తే పాటించడంలో ఉత్తరాంధ్ర వాళ్లు ముందుంటారు. హుద్ హుద్ సమయంలో దీపావళి టపాసులు వద్దు అని చెపితే...చిన్న క్రాకర్ కూడా కాల్చలేదు. అదీ మీ నిబద్దత"అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.

ప్రధాని సూచనలు పాటిద్దాం

"యుద్ధ ప్రభావం కారణంగా ప్రధాని మోదీ చేసిన సూచనలను బాధ్యత గల పౌరులుగా అందరం పాటించి దేశానికి సహకరిద్దాం. వర్క్ ఫ్రం హోం అలవాటు చేసుకుని వీలైనంతవరకూ ఇంట్లో నుంచే పనిచేద్దాం. బంగారం కొనడం తగ్గిద్దాం. పబ్లిక్ ట్రాన్స్ పోర్ట్ లోనే ప్రయాణిద్దాం. వంట నూనెల వాడకం తగ్గిద్దాం. ప్రకృతి సేద్యాన్ని ప్రోత్సహిద్దాం. మేడిన్ ఆంధ్రా, మేడిన్ ఇండియా బ్రాండ్లను కొనుగోలు చేద్దాం. టూరిజం కోసం విదేశీ పర్యటనల కంటే ఏపీ లోని పర్యాటక ప్రాంతాలకు వెళ్ళాలి"అని ముఖ్యమంత్రి ప్రజలకు పిలుపునిచ్చారు. జిల్లా పర్యటనలో పొదుపు చర్యల్లో భాగంగా సీఎం నాలుగు వాహనాల కాన్వాయ్ లో మాత్రమే ప్రయాణించారు. శ్రీకాకుళం జిల్లా, నరసన్నపేట నియోజకవర్గ అభివృద్ధి నివేదికను సీఎం చంద్రబాబు ప్రజలకు చదివి వినిపించారు. వివిధ శాఖల పనితీరును ప్రజలకు వివరించారు. నియోజకవర్గ పరిధిలోని రాజులచెరువు ఆధునీకరణకు నిధులు మంజూరు చేస్తామని, ఎన్ హెచ్ 5 నుంచి నరసన్నపేట పట్టణ పరిధిలో రూ. 15 కోట్లు వ్యయంతో రహదారి నిర్మాణం చేపడతామని, కింజరాపు ఎర్రన్నాయుడు చిల్డ్రన్ పార్క్ ఏర్పాటు చేస్తామని , శ్రీముఖ లింగం ఆలయ ఉత్సవాలను ప్రభుత్వం తరపున అధికారికంగా నిర్వహిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ ఇచ్చారు. అనంతరం ప్రజా వేదిక వద్ద ఏర్పాటు చేసిన స్టాళ్లను సీఎం తిలకించారు. అక్కడ సీతంపేట ఐటీడిఏ ఆధ్వర్యంలో గిరిజనులు ప్రత్యేకంగా తయారు చేసిన సవర ఆర్ట్ ఓవర్ కోటు ను ముఖ్యమంత్రి ధరించారు. పోలీసులు ఏర్పాటు చేసిన హెల్మెట్ బ్యాంక్ ను చూసి సీఎం అభినందించారు. హెల్మెట్ ధరించి అక్కడే ఉన్న బుల్లెట్ వాహనం అధిరోహించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు అచ్చెన్నాయుడు, కొండపల్లి శ్రీనివాస్, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం
ఆదివారం 17 మే 2026

ట్రాఫిక్ ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ

నరసన్నపేట, మే 16(వార్త): ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన నేపథ్యంలో నరసన్నపేట పట్టణంలో ట్రాఫిక్ నరసి జిల్లా ఎస్పీ కేపీ మహేశ్వర్ రెడ్డి శనివారం స్వయంగా పరిశీలించారు. ప్రజా వేదిక నుంచి చెత్త నుంచి సంపద కేంద్రం వరకు ఉన్న ప్రధాన రహదారిని ఆయన పర్యవేక్షిస్తూ భద్రతా ఏర్పాట్లపై అధికారులకు సూచనలు అందజేశారు. పోలాకి జంక్షన్ వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది పనితీరును తనిఖీ చేసి ట్రాఫిక్ నియంత్రణలో అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. పీఎం పర్యటన నేపథ్యంలో ప్రతి కీలక జంక్షన్ వద్ద గట్టి పోలీస్ పహారా ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్‌కు సమర్థంగా నియంత్రించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. పీఎం పర్యటన విజయవంతంగా నిర్వహించేందుకు ప్రజలు పోలీస్ శాఖకు సహకరించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

చెత్త నుంచి సంపద కేంద్రాన్ని పరిశీలించిన ప్రిన్సిపల్ సెక్రటరీ

నరసన్నపేట, మే 16(వార్త): నరసన్నపేట మేజర్ పంచాయతీలో ఏర్పాటు చేసిన చెత్త నుంచి సంపద కేంద్రాన్ని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ కాంతిలాల్ దండే శనివారం పరిశీలించారు. ఉదయం నేరుగా కేంద్రానికి చేరుకున్న ఆయనకు పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణ తేజ, కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుగాతగ పలికారు. అనంతరం కేంద్రంలోని వివిధ విభాగాలను పరిశీలిస్తూ అక్కడ జరుగుతున్న పనితీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. చెత్త వర్గీకరణ, ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ, రీసైక్లింగ్ విధానాలపై వివరాలు సేకరించిన ఆయన ఈ కేంద్రాల ద్వారా పంచాయతీలు ఆదాయ వనరులను పెంచుకోవచ్చని తెలిపారు. పరిశుభ్రతతో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా ఇవి ఉపయోగపడతాయని పేర్కొన్నారు. స్వచ్ఛంధ్ర లక్ష్య సాధనలో జరాంటి సంపద కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తాయని అధికారులు అభిప్రాయపడ్డారు.

అక్కుపల్లి ప్రవాసాంధ్రుల వితరణ

పలాస, మే 16 (వార్త): జన్మభూమిపై ఉన్న మమకారంతో విద్యార్థుల ప్రతిభకు పట్టం కట్టేందుకు ముందుకు వస్తున్న ప్రవాసాంధ్రులు పట్ట ఉన్నారు. తీర ప్రాంతంలో ప్రభంసలు క్రోందుకుంటున్నాయి. శనివారం పలాసలోతొలు మండలం అక్కుపల్లి శ్రీ రామా సేవా సంఘం నేతృత్వంలో ఈ ప్రతిభా పురస్కారాల వేడుక నిలైంది. ఈ మేరకు గ్రామం సంఘం అధ్యక్షులు మాని పరభాసాని రాజు అధ్యక్షతన ఉత్సాహ భరితంగా, భవిష్యత్తు ప్రేరేపితంగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కుపల్లి యువజన సేవా సంఘం – కాంద్రు అధ్యక్షులు మొదిపల్లి చంద్రశేఖర్ స్పందించి గ్రామ యువతకు చేయూత కల్పించేందుకు నడుం బిగించారు. ఈ మేరకు నిరుద్యోగ యువతకు అందుబాటులో ఉండేందుకు నెట్ చర్చ్ సేవలు ఉచితంగా పొందేందుకు శ్రీ రామా సేవా సంఘ కార్యాలయానికి కంప్యూటర్ బహుకరించారు. అనంతరం ఈ ఏడాది 10వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు గత ఏడాది మాదిరిగానే ఈ యేడాది కూడా గ్రామ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను బహుకరించారు. ప్రధమ బహుమతిని కైవసం చేసుకున్న మద్దు సూర్య ప్రసన్న కు కన్ ఆంధ్రా సేవా ట్రస్ట్ అధ్యక్షులు కాన ధాన్యర్ రావు 5000 రూపాయలు నగదు, షీల్డ్ అందజేశారు. ద్వితీయ బహుమతిని కైవసం చేసుకున్న రొక్కర సుధీర్ కు అక్కుపల్లి యువజన సేవా సంఘం అధ్యక్షులు మొదిపల్లి చంద్రశేఖర్ 3000 రూపాయలు నగదు, షీల్డ్ అందజేశారు. తృతీయ బహుమతిని కైవసం చేసుకున్న నోళ్ల హరికళ అక్కుపల్లి యువజన సేవా సమితి అధ్యక్షులు పాట్టి మాధవరావు 2000 రూపాయలు నగదు, షీల్డ్ అందజేశారు. ఈ సందర్భంగా ప్రవాసాంధ్రులు మొదిపల్లి చంద్ర శేఖర్ మాట్లాడుతూ మా జన్మభూమిపై మా మమకారాన్ని ఇలా చాటుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ మేరకు నిరుద్యోగ యువతకు అందుబాటులో ఉండేందుకు నెట్ చర్చ్ సేవలు ఉచితంగా పొందేందుకు శ్రీ రామా సేవా సంఘ కార్యాలయానికి కంప్యూటర్ బహుకరించారు. ఈ మేరకు నిరుద్యోగ యువతకు అందుబాటులో ఉండేందుకు నెట్ చర్చ్ సేవలు ఉచితంగా పొందేందుకు శ్రీ రామా సేవా సంఘ కార్యాలయానికి కంప్యూటర్ బహుకరించారు. అనంతరం ఈ ఏడాది 10వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు గత ఏడాది మాదిరిగానే ఈ యేడాది కూడా గ్రామ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను బహుకరించారు. ప్రధమ బహుమతిని కైవసం చేసుకున్న మద్దు సూర్య ప్రసన్న కు కన్ ఆంధ్రా సేవా ట్రస్ట్ అధ్యక్షులు కాన ధాన్యర్ రావు 5000 రూపాయలు నగదు, షీల్డ్ అందజేశారు. ద్వితీయ బహుమతిని కైవసం చేసుకున్న రొక్కర సుధీర్ కు అక్కుపల్లి యువజన సేవా సంఘం అధ్యక్షులు మొదిపల్లి చంద్రశేఖర్ 3000 రూపాయలు నగదు, షీల్డ్ అందజేశారు. తృతీయ బహుమతిని కైవసం చేసుకున్న నోళ్ల హరికళ అక్కుపల్లి యువజన సేవా సమితి అధ్యక్షులు పాట్టి మాధవరావు 2000 రూపాయలు నగదు, షీల్డ్ అందజేశారు. ఈ సందర్భంగా ప్రవాసాంధ్రులు మొదిపల్లి చంద్ర శేఖర్ మాట్లాడుతూ మా జన్మభూమిపై మా మమకారాన్ని ఇలా చాటుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ మేరకు నిరుద్యోగ యువతకు అందుబాటులో ఉండేందుకు నెట్ చర్చ్ సేవలు ఉచితంగా పొందేందుకు శ్రీ రామా సేవా సంఘ కార్యాలయానికి కంప్యూటర్ బహుకరించారు. అనంతరం ఈ ఏడాది 10వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు గత ఏడాది మాదిరిగానే ఈ యేడాది కూడా గ్రామ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను బహుకరించారు. ప్రధమ బహుమతిని కైవసం చేసుకున్న మద్దు సూర్య ప్రసన్న కు కన్ ఆంధ్రా సేవా ట్రస్ట్ అధ్యక్షులు కాన ధాన్యర్ రావు 5000 రూపాయలు నగదు, షీల్డ్ అందజేశారు. ద్వితీయ బహుమతిని కైవసం చేసుకున్న రొక్కర సుధీర్ కు అక్కుపల్లి యువజన సేవా సంఘం అధ్యక్షులు మొదిపల్లి చంద్రశేఖర్ 3000 రూపాయలు నగదు, షీల్డ్ అందజేశారు. తృతీయ బహుమతిని కైవసం చేసుకున్న నోళ్ల హరికళ అక్కుపల్లి యువజన సేవా సమితి అధ్యక్షులు పాట్టి మాధవరావు 2000 రూపాయలు నగదు, షీల్డ్ అందజేశారు. ఈ సందర్భంగా ప్రవాసాంధ్రులు మొదిపల్లి చంద్ర శేఖర్ మాట్లాడుతూ మా జన్మభూమిపై మా మమకారాన్ని ఇలా చాటుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ మేరకు నిరుద్యోగ యువతకు అందుబాటులో ఉండేందుకు నెట్ చర్చ్ సేవలు ఉచితంగా పొందేందుకు శ్రీ రామా సేవా సంఘ కార్యాలయానికి కంప్యూటర్ బహుకరించారు. అనంతరం ఈ ఏడాది 10వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు గత ఏడాది మాదిరిగానే ఈ యేడాది కూడా గ్రామ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను బహుకరించారు. ప్రధమ బహుమతిని కైవసం చేసుకున్న మద్దు సూర్య ప్రసన్న కు కన్ ఆంధ్రా సేవా ట్రస్ట్ అధ్యక్షులు కాన ధాన్యర్ రావు 5000 రూపాయలు నగదు, షీల్డ్ అందజేశారు. ద్వితీయ బహుమతిని కైవసం చేసుకున్న రొక్కర సుధీర్ కు అక్కుపల్లి యువజన సేవా సంఘం అధ్యక్షులు మొదిపల్లి చంద్రశేఖర్ 3000 రూపాయలు నగదు, షీల్డ్ అందజేశారు. తృతీయ బహుమతిని కైవసం చేసుకున్న నోళ్ల హరికళ అక్కుపల్లి యువజన సేవా సమితి అధ్యక్షులు పాట్టి మాధవరావు 2000 రూపాయలు నగదు, షీల్డ్ అందజేశారు. ఈ సందర్భంగా ప్రవాసాంధ్రులు మొదిపల్లి చంద్ర శేఖర్ మాట్లాడుతూ మా జన్మభూమిపై మా మమకారాన్ని ఇలా చాటుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ మేరకు నిరుద్యోగ యువతకు అందుబాటులో ఉండేందుకు నెట్ చర్చ్ సేవలు ఉచితంగా పొందేందుకు శ్రీ రామా సేవా సంఘ కార్యాలయానికి కంప్యూటర్ బహుకరించారు. అనంతరం ఈ ఏడాది 10వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు గత ఏడాది మాదిరిగానే ఈ యేడాది కూడా గ్రామ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను బహుకరించారు. ప్రధమ బహుమతిని కైవసం చేసుకున్న మద్దు సూర్య ప్రసన్న కు కన్ ఆంధ్రా సేవా ట్రస్ట్ అధ్యక్షులు కాన ధాన్యర్ రావు 5000 రూపాయలు నగదు, షీల్డ్ అందజేశారు. ద్వితీయ బహుమతిని కైవసం చేసుకున్న రొక్కర సుధీర్ కు అక్కుపల్లి యువజన సేవా సంఘం – కాంద్రు అధ్యక్షులు మొదిపల్లి చంద్రశేఖర్, ఫీగేర్ అప్పుజర్ పాట్టి గోపాల క్రిష్ణ, అన్నాల శ్రీ రామా సేవా సంఘం అధ్యక్షులు పాట్టి సాంబమూర్తి, జిల్లా దాన్స్ అసోసియేషన్ అధ్యక్షులు కుంచి రాజా, కాన సావిత్రమ్మ, పాట్టి శృతి, విద్యార్థుల తల్లి దండ్రులు, పెద్దలు, మహిళలు, యువకులు, గ్రామ సంఘ సభ్యులు కాన ముకుందరావు, సూరాడ లోక నాధం, కాన వెంకట స్వామి, కోనేరు లోకనాధం నాయుడు, కాన సోమ శేఖర్, పిన్నాటి శ్రీకాంత్ మద్దు మాలయ్య, కాన కుమార్ స్వామి, జామి అనిల్, మద్దు వాసుదేవ్, గండువల్లి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

మహిళ వినతిపై స్పందించిన సీఎం చంద్రబాబు

నరసన్నపేట, మే 16 (వార్త): నరసన్నపేట పర్యటనలో భాగంగా చెత్త నుంచి సంపద కేంద్రం ప్రారంభానికి వెళ్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు మార్గ మధ్యంలో ఓ మహిళ వినతిని స్వీకరించారు. కొత్త బస్టాండ్ ప్రాంతం మీదుగా సీఎం కాన్వాయ్ వెళ్లంగా ఓ మహిళ వినతిపత్రాన్ని చూపిస్తూ రోడ్డుపక్కన నిల్చుంది. దీనిని గమనించిన సీఎం వెంటనే కాన్వాయ్‌ను ఆపించి మహిళ వద్దకు వెళ్లి ఆమె సమస్యను అడిగి తెలుసుకున్నారు. తాను గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్నానని, జీవనోపాధి కష్టంగా మారిందని చెబుతూ పెన్షన్ మంజూరు చేయాలని మహిళ సీఎంను కోరింది. ఆమె నుంచి వినతిపత్రాన్ని స్వీకరించిన చంద్రబాబు సమస్యను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టరేను ఆదేశించారు. కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడును సమస్య పరిశీలించి కోసం చూడాలని సూచించారు. సీఎం స్వయంగా ఆగి సమస్య తెలుసుకోవడంతో అక్కడ ఉన్న ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేశారు.

ప్రభుత్వ విద్యపై ప్రజలు మొగ్గు

-పిల్లలను చేర్పిస్తున్న తల్లిదండ్రులు

-ప్రధానోపాధ్యాయుడు ప్రకాశరావు

మందస, మే 16(వార్త): ప్రభుత్వ విద్యపై ప్రజలు మొగ్గు చూపుతున్నారని ప్రధానోపాధ్యాయుడు కుత్తు ప్రకాశరావు అన్నారు. మందస మండలంలోని లొహరిబంద గ్రామంలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిన్నారుల తల్లిదండ్రులతో మాట్లాడుతూ ప్రభుత్వం అదేశాల మేరకు మేవలో పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించే కార్యక్రమం చేపట్టామన్నారు. ఈ కార్యక్రమానికి మంచి స్పందన లభిస్తోందన్నారు. ఉద్యోగులు కూడా తమ పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పిస్తున్నారన్నారు. లొహరిబంద మోడల్ ప్రైమర్ స్కూల్ కొత్తపేటలో గల అంగన్ వాడీ కేంద్రాల నుంచి 9మంది పిల్లలు చేర్పించరం జరిగిందన్నారు. అదేవిధంగా ప్రైవేట్ పాఠశాలలు నుంచి కొందరు విద్యార్థులను తల్లిదండ్రులు ప్రభుత్వ స్కూల్ లో చేర్పించారని తెలిపారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య నేటికి 51కు చేరుకోవడం ఆనందం ఉందన్నారు. ఈ అడ్మిషన్ డ్రైవ్ లో ఉపాధ్యాయులు దున్న రామారావు, ఎస్ఎంసీ చైర్మన్ అడబాల

సిక్కోలు శివంగికి చంద్రన్న జన్మదిన శుభాకాంక్షలు

పలాస, మే 16 (వార్త): శ్రీకాకుళం జిల్లా నరసన్నపేటలో జరిగిన "స్వచ్ఛంధ్ర స్వచ్ఛంధ్ర" కార్యక్రమంలో ఆప్యాయతభరిత క్షణం దోబుచేసుకుంది. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పలాస ఎమ్మెల్యే గొవ్ల శ్యామ్ సుందర్ శివాజీ రాజకీయ వారసురాలు, గొవ్ల లచ్చన్న మనవరాలు అయిన గొవ్ల శిరీష కు ప్రత్యేకంగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. "సిక్కోలు శివంగిగా ప్రజల్లో ప్రత్యేక గుర్తింపు పొందిన శిరీషకు సీఎం ఆశీస్సులు అందరం పార్టీ శ్రేణులో ఆనందాన్ని నింపింది. నాయకత్వం, సేవా భావం, ప్రజల పట్ల అంకితభావంతో ముందుకు సాగుతున్న శిరీష మరింత ఉన్నత స్థానాలకు చేరుకోవాలని కార్యకర్తలు ఆకాంక్షించారు.

డిగ్రీ కాలేజ ఆవరణలో స్వచ్ఛ ఆంధ్ర

ఇచ్ఛాపురం, మే 16 (వార్త): రక్తకన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణ లో ప్రతి నెల మూడవ శనివారం నిర్వహిస్తున్న స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం లో భాగంగా ప్లాస్టిక్ రహిత ఆంధ్ర ప్రదేశ్ ను కళాశాల ఎన్ ఎస్ ఎస్ విభాగం నిర్వహించారు .ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల మొత్తం ప్లాస్టిక్ రహితం చేసి స్వచ్ఛత చేస్తూ క్యాంపస్ క్లీనింగ్ చేపట్టారు.తరువాత ప్లాస్టిక్ వాడకం తగ్గించి పర్యావరణం ను కాపాడుకోవాలని ప్రోత్సాహ్ణ ఆఫీసర్ సంతోష్ కుమార్ తెలిపారు .ఈ కార్యక్రమంలో అధ్యాపకులు తాతబ్బరావు, హిమగిరి చాలంటీర్స్ రీఉష, లక్ష్మీ విజయ్,ప్రసాద్,నరేష్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

డెంగ్యూపై అప్రమత్తం

ఇచ్ఛాపురం, మే 16 (వార్త): నేషనల్ డెంగ్యూ డే సందర్భంగా ఇచ్ఛాపురం కేపీ కాలనీలో పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు కాళ్ల జైదేవ్ అధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కాలనీలోని కాలువలు, నిల్వ నీటి ప్రాంతాలు శుభ్రపరిచి బ్లీచింగ్ పౌడర్ చల్లి దోమల నివారణ చర్యలు చేపట్టారు.ఈ సందర్భంగా కాళ్ల జైదేవ్ మాట్లాడుతూ డెంగ్యూ వంటి ప్రమాదకర వ్యాధులను అరికట్టడానికి ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం చాలా అవసరమని తెలిపారు. అలాగే కేపీ కాలనీలో ఉన్న డ్రైనేజ్ మరియు పరిశుభ్రత సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి శాశ్వత పరిష్కారం కోసం కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో దక్షత సంఘ, పైల నారాయణ, కొరికాన ధర్మా, కాళ్ల శివ, ఎదురు కేదార్, బరకల కృష్ణ, దర్జీ చినయ్, విజయ్, తమీష్ తదితరులతో పాటు ఇచ్ఛా కేపీ కాలనీ యువత మరియు మహిళలు పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే శిరీష జన్మదిన వేడుకలు

పలాస, మే 16 (వార్త): పలాస ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు ఘనంగా శనివారం టిడిపి కార్యాలయంలో నిర్వహించారు. టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే గొవ్ల తిరిష కార్యకర్తలతో కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీచేయటంతో జన్మదిన వేడుకలు నిర్వహించారు. అనంతరం పలు ప్రాంతాల్లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలాస నియోజవర్గ టిడిపి ప్రముఖులు, అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

పదో తరగతిలో టాపర్లకు ఘన సన్మానం

పలస, మే 16 (వార్త): ఈ ఏడాది పదో తరగతిలో అధిక మార్కులు సాధించిన ఒడియా భ్రాహ్మణ విద్యార్థులకు కాశీబుగ్గ జై జగన్నాథ ఒడియా భ్రాహ్మణ సంఘ ఆధ్వర్యంలో పూజారి వీధి భ్రాహ్మణ సంఘ భవనంలో శనివారము ఘన సత్కారం చేశారు. పలస కాశీబుగ్గ మున్సిపాలిటీతో పాటు చుట్టుపక్కల ప్రాంతాలలో ఉన్న ఒడియా విద్యార్థులు 550 మార్కులు కంటే అధికంగా సాధించిన విద్యార్థులకు ఈ సత్కారం చేయడమైనది. 11మంది విద్యార్థులకు సత్కారం చేయడానికి భ్రాహ్మణ సంఘ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భ్రాహ్మణ సంఘ అధ్యక్షుడు చంద్రశేఖర్ తడి కార్యదర్శి బాబురావు, పంట సంఘ సభ్యులు శతకమార్ (బ్రమ్మ కైలాస్ దాస్, రాధాకృష్ణపండా, రామువండా, ఇతర సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించకపోతే చర్యలు

-ప్రైవేటు పాఠశాలలు

అధిక ఫీజులు వసూలు చేయవద్దు

- మందస ఎంఈఓలు

లక్ష్మణరావు, భాస్కరరావు

మందస, మే 16(వార్త): ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలు తప్పని సరిగా పాటించాలని, లేకపోతే చర్యలు తప్పవని మందస మండల విద్యాశాఖాధికారులు ఎం.లక్ష్మణరావు, ఎం.భాస్కరరావు అన్నారు. మందస మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో మందస మండలంలోని 12ప్రైవేట్ విద్యాసంస్థల ప్రిన్సిపాల్ లతో శనివారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ప్రైవేట్ విద్యా సంస్థలు తమ పాఠశాలలను సరి చేసుకోవాలన్నారు. పాఠశాలలో చేరిన విద్యార్థులకు కనీస అవసరాలు లేని పాఠశాలలు మన మండలంలో చాలా ఉన్నాయని, విద్యార్థుల వద్ద ఫీజులు మాములు వేస్తూ.. వారికి ఇస్తే సరుసుపోయాలు మాత్రం అంకాకారగా ఉన్నాయన్నారు. చాలామంది విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, విద్యార్థులకు సరపడు తరగతి గదులు ఉండాలని, కూర్చోవడానికి ఫర్నిచర్ ఉండాలన్నారు. తరగతి గదిలో గాలి వెలుతురుకు ట్రెల్లు , ఫ్యాన్లు ఉండాలని, విద్యార్థులకు టోర్చర చేయుటకు క్వాలిఫైడ్ ఉపాధ్యాయులు కలిగి ఉండాలన్నారు. ఉపాధ్యాయులు అనగానే అకాడమిక్ ఎడ్యుకేషన్, ప్రొఫెషనల్ ఎడ్యుకేషన్ అర్హతలు కలిగి ఉండాలని.. అంటే బీఎస్సీ బీఈడీ, బిఏ బిఈడి, బీకాం బీఈడీ అంగో ఇంటర్ బీటిసి అర్హతలు కలిగిన ఉపాధ్యాయులు విద్యార్థులకు విద్యా బోధన చేయాలన్నారు. అర్హత లేని ఉపాధ్యాయులనే విద్య బోధన చేయరాదు వలన విద్యార్థులకు విద్య అర్థము కాదని, ప్రభు చికిత్స బాక్స్ కూడా ఏర్పాటు చేయాలన్నారు. కంప్లైంట్ బాక్స్ ఏర్పాటు చేయాలని, రిజిస్టర్ మెయింటైన్ చేయాలని, పాఠశాల తగ్గట్టు రిజిస్టర్, రిజిస్టర్ సర్టిన రీతిలో నిర్వహించాలన్నారు. విద్యార్థులకు ఆగనీటికై ఒక విద్యార్థికి వీలర్ చొప్పున మంచినీరు ఏర్పాటు చేయుటకు ఆర్వో సిస్టంను పాఠశాలలో ఏర్పాటు చేయాలని, విద్యార్థుల తగ్గట్టు బాలబాలికలకు వేరు వేరు టాయిలెట్స్, ఉపాధ్యాయులకు వేరువేరు టాయిలెట్స్ కలిగి ఉండాలన్నారు. విద్యార్థులు ఆడుకోవడానికి ఆట స్థలము అందుబాటులో ఉండాలని, పాఠశాల రక్షణకు విద్యార్థుల రక్షణకు కాంపౌండ్ వాల్ ఉండాలని, విద్యార్థులు ప్రయాణించే స్కూల్ బస్సునకు అన్ని రకాల అనుమతులు ప్రైవేట్ ఫిట్నెస్ తగ్గ ట్రైసెన్సులు కలిగి ఉండాలన్నారు. పర్మిషన్ లేని బస్సులను అధికారి ద్వారా సీజ్ చేయబడుతుందని, విద్యార్థులు చదువుకునే స్కూల్ భవనాలకు సౌండ్ నెస్ సర్టిఫికెట్, ఫైర్ సేఫ్టీ సర్టిఫికెట్లు, పరిశరాలు అపరుబడాలని, ఎట్టి పరిస్థితుల్లో రోకలు షెడ్ లో తరగతులు నిర్వహించరాదని హెచ్చరించారు. ప్రైవేటు స్కూలు యాజమాన్యం తమ విద్యార్థులకు బుక్స్, యూనిఫామ్స్, నోట్ పుస్తకాలు అమ్మరాదన్నారు. ముఖ్యంగా తల్లిదండ్రులు గమనించి మీ పిల్లలకు కావలసిన పుస్తకాలు మార్కెట్లో లభ్యమవుతున్నాయని, వాటిని కొనుగోలు చేసుకోవాలని కోరారు. ముఖ్యంగా తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేట్ పాఠశాలలో జాయిన్ చేసే ముందు అన్ని రకాల పనులు, క్వాలిఫైడ్ ఉపాధ్యాయులు ఉన్నారా లేదని గమనించి జాయిన్ చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో ప్రైవేటు పాఠశాలల యాజమాన్యం, ప్రిన్సిపల్స్ పాల్గొన్నారు.

శ్రీవాసుదేవుని ఆలయంలో..

టీడీపీ ప్రత్యేక పూజలు

మందసలో ఘనంగా ఎంఎల్ఏ శిరీషా జన్మదిన వేడుకలు

మందస, మే 16(వార్త): పలస ఎంఎల్ఏ గొతు శిరీషా జన్మదిన వేడుకలు మందసలో ఘనంగా నిర్వహించారు. ముందుగా శ్రీవాసుదేవ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అర్చకులతో ఆలయంలో శిరీషా పేరిట పూజలు జరిపించి, గొతు కుటుంబంపై స్వామి ఆశీస్సులు ఉండాలని ప్రార్థనలు జరిపారు. ఎంఎల్ఏ గొతు శిరీషా నాయకత్వంలో పలస మరింత ప్రగతిపథంలో దూసుకుపోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మందస మండల అధ్యక్షుడు బాపన దుర్గాప్రసాద, కార్యదర్శి సాపన మాధవరావు, దాసరి తాతారావు, లబ్బ రుద్రయ్య, తమరియా భాస్కరరావు, బమ్మిడి కుర్రయ్య, రట్టి లింగరాజు, దురుకురి తిరుపతి, పైరిశెట్టి గున్నయ్య, సవిన్ యాదవ్, మహేశ్ రాజాన, బతకల వెంకటరావు, మూరకిమోహన్ కృష్ణ, తేసి తిమ్మారావు తరితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ రహిత ఆంధ్ర లక్ష్యం సారాతో ఇద్దరి అరెస్టు

పలస, మే 16 (వార్త): సుస్థాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర ...ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కార్యక్రమం, జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా రింటికోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ప్రత్యేక సిబ్బంది, ఆశా కార్యకర్తలు పరిసరాల పరిశుభ్రత ,డెంగ్యూ దోమ వల్ల కలిగే నష్టాల గురించి అవగాహన, ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎస్ మౌనిక మాట్లాడుతూ డెంగ్యూ దోమ మన పరిసరాలలో పూల కుండీలు ,ట్రెర్రు , పీరుసిలవ ఉండే ప్రాంతాలలో పగిడిపూల ఈ దోమ కుట్టుటవలన డెంగి వెలితెరు. దీనివల్ల తీవ్రమైన జ్వరము, వాంతులు, నొప్పులు పస్తాయని, కొన్ని సమయాల్లో ఒంటిపై దద్దుర్లు ఏర్పడతాయని చెప్పారు. ఈ లక్షణాలు ఉంటే సమీప ఆరోగ్య కార్యకర్తను లేదా ఆరోగ్య కేంద్రాలను సంప్రదించి చికిత్స పొందాలని కోరారు. ఏఎల్ ఎవ్వీవోస్, గ్రీన్ ఆర్మీ పలస అధ్యక్షులు భోపెల గోపాల్ మాట్లాడుతూ సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి పర్యావరణాన్ని కాపాడాలని కోరారు. బజారికి వెళ్ళేటప్పుడు గోనె సంచెలు తీసుకొని వెళ్లే అలవాటు చేసుకోవాలని, బయో డిజబుల్ ప్లాస్టిక్ ను వాడాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలు ,యువత అవగాహన కలిగి ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో సెకాండ్ ఆరమ్మ పీహెచ్ఎన్ లలితాంబిక ,హెల్త్ సూపర్వైజర్ పద్మావతి, ఆరోగ్య సిబ్బంది రాజేశ్వరి, త్రివేణి , మేరీ లాయి, సరస్వతి నిహారిక, భరద్వాజ్, వీరాంజి తేజస్విని, శ్రీదేవి , మాధవి, మాహ లక్ష్మి, లలిత తదితరులు పాల్గొన్నారు.

-ద్విచక్ర వాహనం సీజ్

సోంపేట, మే 16(వార్త): సోంపేట ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో కంచిలి మండలంలో శనివారం నిర్వహించిన ఎక్సైజ్ దాడులలో పరవాడ సారా పాక్షెట్లతో ఇద్దరిని అరెస్టు చేసుకు ఎక్సైజ్ సీఐ జటి రమణ తెలిపారు. ఆయన ఆధ్వర్యంలో గతంలో ముద్దాయిలుగా ఉన్న వారిపై నిఘా పెట్టడంతో బురదపాడు గ్రామానికి చెందిన గేదల మోహనరావు కంచిలికి చెందిన దువ్వు ధర్మారావులను గొల్ల కంచిలి వద్ద ద్విచక్ర వాహనంపై నాటు సారా తరలిస్తుండగా అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. వీరి వద్ద నుంచి 100 నాటు సారా పాక్షెట్లు ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. వీరిద్దరిని సోంపేట కోర్టులో హాజరు పరచగా మెజిస్ట్రేట్ 14 రోజులు రిమాండ్ విధించినట్లు తెలిపారు.

గతంలో నాటు సారా విషయంలో మూరు కన్నా ఎక్కువ కేసులు ఉన్న వారి మీద ప్రత్యేకంగా పెట్టీ ఇక్కపై అటువంటి వారిని నాటు సారా విక్రయాలు సాగిస్తే వీరీ యాక్ట్ అమలుపరుస్తామని సీఐ తెలిపారు.

దివ్యాంగులకు కృత్రిమ అవయవాల పంపిణీ

మందస, మే 16(వార్త): ప్రత్యేక అవసరాలు కలిగిన వారికి కృత్రిమ అవయవాలు పంపిణీ కార్యక్రమం జరిగింది. మందస మండలంలోని సొండిపూడిలో మదర్ ధార్టబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో.. విజయనగరానికి చెందిన గురువేర ధార్టబుల్ ట్రస్టు సహకారంతో ఈ కార్యక్రమం జరిగింది. పలువురు దివ్యాంగులకు కృత్రిమ కాళ్లు, వీల్ చైర్స్, మినికిడి యంత్రాలను ఉచితంగా అందజేశారు.

ఈ సందర్భంగా పలస ఎంఎల్ఏ గొతు శిరీషాకు వారంతా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మదర్ ధార్టబుల్ ట్రస్టు అధ్యక్షుడు మల్లారెడ్డి భాస్కరరావు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

సొండిపూడిలో ఘనంగా శిరీష జన్మదిన వేడుకలు

మందస, మే 16(వార్త): మందస మండలంలోని సొండిపూడి పంచాయతీలో పలస నియోజకవర్గం శాసనసభ్యురాలు గొతు శిరీష జన్మదిన వేడుకలు ఘనంగా ప్రారంభం జరిగాయి. తెలుగుదేశం పార్టీ మండల తెలుగు యువత అధ్యక్షుడు బోవా ఈశ్వరరావు, సొండిపూడి పంచాయితీ అధ్యక్షుడు మిన్న గణపతి, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు, స్థానిక నాయకులు ఈ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. సొండిపూడి టీడీపీ కుటుంబ సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు ఈ సందర్భంగా కేక్ కట్ చేసి గొతు శిరీషకు పుష్పగుచ్ఛాలు శుభాకాంక్షలు తెలిపారు. ఆమె ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, ప్రజాసేవలో మరిన్ని విజయాలు అందుకోవాలని నాయకులు ఆకాంక్షించారు. అనంతరం గ్రామస్థులకు మిఠాయిలు పంచిపెట్టారు.

దోమల నివారణతోనే వ్యాధులు దూరం

సోంపేట, మే 16(వార్త): పరిసరాల్లో దోమల నివారణతో వ్యాధులను దూరం చేసుకోవచ్చని కొప్పాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ ఎన్.రోహిని సూచించారు. జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా శనివారం పీహెచ్సీ వద్ద ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. సిబ్బందితో కలిసి నివాసాలు వేస్తూ ర్యాలీ నిర్వహించారు. డెంగ్యూ వ్యాధికి ప్రధాన కారణమైన దోమలను నిర్మూలించడం ప్రతి ఒక్కరి బాధ్యతగా గుర్తు చేశారు. దీని ద్వారా ఆరోగ్యాన్ని పెంపొందించుకోవచ్చు అని పేర్కొన్నారు. దోమ పుట్టకుండా,కుట్టకుండా చూసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో సబ్ యూనిట్ మెడికల్ ఆఫీసర్ లక్ష్మీనారాయణ,పసంకతుమారి,ఆయవర్మ సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

వైస్సార్సీపీ మండల అధ్యక్షుడిగా కృష్ణారెడ్డి

ఇచ్ఛాపురం, మే 16 (వార్త): ఇచ్ఛాపురం మండల వైస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గా ఆకి కృష్ణ రెడ్డి ని నియమించారు.ఈ మేరకు పార్టీ అధిష్ఠానం ఉత్తర్వులు జారీచేసింది. ఇచ్ఛాపురం చేరుకున్న కృష్ణ రెడ్డి ని మండల ముఖ్యుల వైస్సార్సీపీ నాయకులు రెడ్డిక సంఘం ప్రతినిధులు రైల్వే స్టేషన్లో ఘన స్వాగతం పలికారు.పార్టీలకతీతం గా స్వాగతం పలికారు. ఆకి చిరంజీవులు రెడ్డి దుర్గాని పాపారావు,ఆకి పురుషోత్తపురం రెడ్డి ఆకి వేరయ్య, ఆకి దామోదర్ రెడ్డి నందికి పెంకట రెడ్డి దక్షత నాకయ్య రెడ్డి ఇసురు యాదవ్ రెడ్డిలోపింటి నక్షం పరసు రాం, వెంకటేష్ స్వాగతం పలికారు.

స్వచ్ఛాంధ్ర--స్వర్ణాంధ్రకు .. ఉద్యమ రూపం

- నరసన్నపేటలో సీఎం చంద్రబాబు
-అభివృద్ధికి హామీలు..పాదుపునకు పిలుపు
- రాజులచెరువు
ఆధునికీకరణకు ఆదేశాలు
- గిరిజనుల "సవర ఆర్ట్"
ఓవర్ కోట్‌ను ధరించిన సీఎం
-ఐ హెల్మెట్ బ్యాంక్, పోలీస్ అభయం స్టాల్ పరిశీలన
- ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రాన్ని సందర్శించిన ముఖ్యమంత్రి
- 2047 నాటికి స్వర్ణాంధ్ర లక్ష్యంగా పనిచేస్తున్నామన్న చంద్రబాబు

నరసన్నపేట, మే 16 (వార్త):ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు శనివారం శ్రీకాకుళం జిల్లా నరసన్నపేట పర్యటనలో భాగంగా తమరాపల్లి వద్ద ఏర్పాటు చేసిన హెలిపాడ్‌కు హెలికాప్టర్‌లో చేరుకున్నారు. షెడ్యూల్ కంటే సుమారు 20 నిమిషాలు ఆలస్యంగా చేరుకున్నప్పటికీ, సీఎంను చూసేందుకు కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో తరలివచ్చారు.

ఉదయం 10:40 గంటలకు హెలిపాడ్‌కు చేరుకున్న ఆయన అక్కడి నుంచి నేరుగా నరసన్నపేటలో ఏర్పాటు చేసిన ప్రజా వేదిక సభాస్థలికి చేరుకున్నారు. పర్యటనలో భాగంగా సీఎం తన కాన్వాయ్‌కు కేటాయించిన కేటాయించిన కాన్వాయ్‌లోనే ప్రయాణించి చేరుకోవడం ప్రత్యేకత. ప్రధాన వీధుల మీదుగా ఆయన పొడవు పర్యటన భాగంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, జిల్లా నాయకులు ప్రత్యేక బస్సులో సభా ప్రాంగణానికి చేరుకున్నారు. హెలిపాడ్‌లో నుంచి రాజులచెరువును పరిశీలించిన సీఎం, అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. రాజులచెరువు ఆధునికీకరణ చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం నరసన్నపేటలో నిర్వహించిన 'స్వచ్ఛాంధ్ర--స్వర్ణాంధ్ర' కార్యక్రమంలో పాల్గొని పారిశుద్ధ్య, పర్యావరణ పరిరక్షణపై ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. "17 నెలలుగా స్వచ్ఛాంధ్ర--స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం. మన ఆలోచనలు స్వచ్ఛంగా ఉంటే అలవాట్లు మారతాయి. అలవాట్లు మారితే సమాజం మారుతుంది. 2047 నాటికి స్వర్ణాంధ్ర సాధన లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం" అని సీఎం పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్ర తలసరి ఆదాయం రూ.3 లక్షలుగా ఉందని, రాబోయే 22 ఏళ్లలో దాన్ని రూ.54 లక్షలకు పెంచే దిశగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. పేదరిక నిర్మూలంగా పైకి తీసుకురావడానికి 'పీ 4' కార్యక్రమాన్ని ప్రవేశపెట్టామని, సమాజంలో ఉన్న పై 10 శాతం మంది కింద ఉన్న 20 శాతం మందిని ఆదుకోవాలని సీఎం పిలుపునిచ్చారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో 2047 నాటికి భారత్ ప్రపంచంలోనే అగ్రగామిగా నిలుస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. అంతర్జాతీయ యుద్ధ పరిస్థితుల ప్రభావం వేదవల్లో ప్రతి ఒక్కరూ పొదుపు చర్యలు పాటించాలని సీఎం కోరారు. పర్ల్ డ్రమ్ హోమ్స్, ప్రజా రవాణా మినియోగం, "మేడ్ ఇన్ ఇండియా" వస్తువుల కొనుగోలు, వికేంద్రీకరణలకు బదులుగా ఆంధ్రప్రదేశ్ వర్షాకాల రంగాన్ని అరంభించాలి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రూ.15 కోట్లతో రహదారి నిర్మాణం, రాజులచెరువు అభివృద్ధి, ఎర్రమ్మాయిలు చిల్డ్రన్ పార్క్ ఏర్పాటు, శ్రీముఖలింగం ఉత్సవాలను అధికారికంగా నిర్వహించేందుకు ప్రభుత్వం వర్షలు తీసుకుంటుందని సోమి ఇచ్చారు. తరువాత ముఖ్యమంత్రి పాంతర్వ కార్యక్రమాలు పత్నారంభించారు. తరువాత సభా ప్రాంగణంలో ఉన్న పోలీసుల అధ్వర్యంలో ఏర్పాటు చేసిన "అభయం" స్టాల్‌ను సీఎం పరిశీలించారు. దివ్యక్ష వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని జిల్లా ఎస్పీ సీఎం దృష్టికి తీసుకువచ్చారు. హెల్మెట్ బ్యాంక్ కార్యక్రమాన్ని సీఎం అభినందిస్తూ బుల్లెట్ బైక్‌పై కూర్చొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. బలీదీన్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన "సవర ఆర్ట్ గ్యాలరీ"ను కూడా ముఖ్యమంత్రి సందర్శించారు. గిరిజనుల తయారు చేసిన సంప్రదాయ ఓవర్ కోట్‌ను ధరించి సీఎం, గిరిజన కళలకు ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. తదుపరి నరసన్నపేటలోని ఘన వ్యర్థాల నిర్వహణ (ఆర్డీఎఫ్) కేంద్రాన్ని సందర్శించిన సీఎం, అక్కడి వ్యర్థాల శుద్ధి, వర్గీకరణ ప్రక్రియను పరిశీలించారు. స్వచ్ఛరథం ద్వారా ఇంటింటికీ చెత్త సేకరణ, ఆధునిక యంత్రాల వినియోగంపై సిబ్బందితో మాట్లాడారు. రీసైకిల్ చేసిన ప్లాస్టిక్‌తో తయారుచేసిన తత్వత్తులను ఆసక్తిగా పరిశీలించారు. అనంతరం తాడూరుపల్లిలో స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించిన సీఎం, మధ్యాహ్నం 3:55 గంటలకు ఉండవల్లి నివాసానికి బయలుదేరారు.





ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలి

నరసన్నపేట, మే 16(వార్త): సమాజంలో ప్లాస్టిక్ వినియోగం అధికంగా కొనసాగుతోందని, దీనిని నివారించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ పి. లత తెలిపారు. శనివారం నరసన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వచ్ఛాంధ్ర--స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు ప్రతిజ్ఞ చేయించారు. ప్రిన్సిపల్ లత మాట్లాడుతూ ప్లాస్టిక్ వల్ల పర్యావరణానికి తీవ్ర నష్టం జరుగుతోందని పేర్కొన్నారు. ఒకసారి వినియోగించే ప్లాస్టిక్ వస్తువులకు బదులుగా పర్యావరణ హిత ప్రత్యామ్నాయాలను ఉపయోగించాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణలో యువత కీలక పాత్ర పోషించాలని, పరిశుభ్రమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆమె పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎమ్మెస్ పల్లిలో డెంగ్యూ దినోత్సవం

కంచిలి, మే 16(వార్త): కంచిలి మండలం మకం సరియాపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పర్ల మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్యాం కుమార్,సబ్ యూనిట్ ఆఫీసర్ నల్లపు లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో శనివారం జాతీయ డెంగ్యూ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ర్యాలీలో డెంగ్యూ వ్యాధి పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు. నిరాదాలు చేస్తూ గ్రామంలో ర్యాలీ చేపట్టారు. పరిసరాల్లో దోమలు లేకుండా ప్రతి ఒక్కరు చూడాల్సిన బాధ్యత ఉందని గుర్తు చేశారు. దోమలు లేకపోతే వ్యాధులు ఉండవని అన్నారు. దోమ పుట్టకూడదు దోమ కుట్టకూడదు నినాదంతో ప్రతి ఒక్కరు ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్వో బెన్నీ, కమలా లాయ్, అంగన్వా నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం చంద్రబాబును కలిసిన దాసునాయుడు

నరసన్నపేట, మే 16 (వార్త): ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నరసన్నపేట పర్యటన సందర్భంగా జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు మెండ దాసు నాయుడు శనివారం ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఎంకు పుష్పగుచ్ఛం అందించి వినమ్రుడాంజలి తెలిపారు. పార్టీ బలోపేతం కోసం యువకులను సమన్వయం చేస్తూ నిరంతరం క్రియాశీలంగా దాసు నాయుడు పోరాడుతున్నారు. తెలుగుదేశం పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగాలమని తెలిపారు. సీఎం నారాలోకేష్‌లో రాష్ట్రం అభివృద్ధి దిశగా పయనిస్తోందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వంశధార నిర్వాసితులపై కేసులు తొలగించండి

-సీఎం చంద్రబాబుకు
మాజీ ఎమ్మెల్యే కలమట వినతి
- సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి

కొత్తూరు, మే 16(వార్త): జిల్లా పర్యటనలో భాగంగా శనివారం నరసన్నపేట నియోజకవర్గంలో నిర్వహించిన 'స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమంలో పాల్గొనేందుకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని మాజీ ఎమ్మెల్యే కలమట హెలిపాడ్ వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు. పాతపట్నం నియోజకవర్గ పరిధిలోని వి.ఆర్.ఆర్ వంశధార ప్రాజెక్టు నిర్వాసిత గ్రామాల ప్రజల సమస్యలను ఈ సందర్భంగా ఆయన ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. వంశధార ప్రాజెక్టే నిర్మాణ ప్రారంభ దశలో భూములు, గ్రామాలు ఖాళీ చేయిస్తున్న సమయంలో దాదాపు 1500 మంది నిర్వాసిత ప్రజలపై అప్పట్లో కేసులు నమోదు చేయడం జరిగిందని కలమట ముఖ్యమంత్రికి వివరించారు. ప్రస్తుతం ప్రాజెక్టు పనులు పూర్తి కావస్తున్నప్పటికీ, ఆ కేసులు అలాగే ఉండిపోవడం వల్ల స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పాస్‌పోర్టులు రాకపోవడం, ఉద్యోగ రీత్యా అలాగే ఇతర ప్రాంతాలకు వెళ్లి పనులు చేసుకోవడానికి ఈ కేసులు పెద్ద అడ్డంకిగా మారాయని తెలిపారు. గతంలో ఈ కేసులు తొలగిస్తామని మనం ఇచ్చిన హామీని ఈ సందర్భంగా సీఎంకు ఆయన గుర్తుచేశారు.

24 గంటల్లో నివేదిక ఇవ్వాలని ఎస్పీకి సీఎం ఆదేశం...

మాజీ ఎమ్మెల్యే కలమట వినతిపై ముఖ్యమంత్రి చంద్రబాబు తక్షణమే, సానుకూలంగా స్పందించారు. అక్కడ ఉన్న జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ (ఎస్పీ)ని పిలిపించి, ఆ కేసులకు సంబంధించిన పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు. నిర్వాసితుల జబ్బందులను పరిశీలనతో తీసుకుని, సదరు కేసులపై పూర్తి వివరాలతో కూడిన సమగ్రమైన నివేదికను వచ్చే 24 గంటల్లోగా తనకు సమర్పించాలని జిల్లా ఎస్పీని ముఖ్యమంత్రి ఆదేశించారు. కేసుల తొలగింపు దిశగా సీఎం తీసుకుంటున్న నిర్ణయం పట్ల నిర్వాసిత గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ప్లాస్టిక్ రహిత ఆంధ్రప్రదేశ్ ధ్యేయం

పలాస, మే 16 (వార్త): ప్లాస్టిక్ రహిత ఆంధ్రప్రదేశ్ నిర్మాణం కొరకు అవగాహన కార్యక్రమం పలాస గవర్నమెంట్ డిగ్రీ కళాశాల పలాస నందు కమిషనర్ ఆఫ్ సాయర్ ఎడ్యుకేషన్ ఆదేశాల మేరకు శనివారం'స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర' కార్యక్రమంలో భాగంగా ప్లాస్టిక్ రహిత ఆంధ్రప్రదేశ్ నిర్మాణంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జె వెంకటలక్ష్మి ఆదేశాల మేరకు ఎన్ఎస్ఎస్ విభాగం అధ్వర్యంలో అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది కళాశాల పరిసర ప్రాంతాలలో ప్రతి ఇంటి వద్దకు వెళ్లి అక్షర ఉండే ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా "సే నో టు సింగల్ యూస్ ప్లాస్టిక్ " అనే నందేశాన్ని ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేస్తూ, ముఖ్యంగా గృహిణులకు ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే హానికారక ప్రభావాల గురించి సవివరంగా తెలియజేశారు. మార్కెట్‌కు వెళ్లేటప్పుడు ప్లాస్టిక్ కవర్లకు బదులుగా క్లాత్ బ్యాగులను ఉపయోగించాలని సూచించారు. ఇంట్లో ఉండే వ్యర్థ ప్లాస్టిక్ వస్తువులను వినియోగించి సంపద సృష్టించే విధానాలపై కూడా అవగాహన కల్పించారు. అదేవిధంగా స్వయం సహాయక సంఘాల మహిళలతో సమావేశమై ప్లాస్టిక్ వినియోగ నియంత్రణ, పర్యావరణ పరిరక్షణ, వ్యర్థ పదార్థాల పునర్వినియోగంపై వర్సింది వారికి అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ విభాగాధ్యక్షులు డాక్టర్ పి మధు తో పాటు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.

Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546